

# కొత్త చిగుళ్ళు

"అక్కా ..."

శూన్యంలోకి చూస్తున్న వసంత చివ్వున లేచి కళ్ళు తుడుచుకొంది. గోపి ఆప్యాయంగా అక్క మెడ చుట్టేసి, "నాన్నొచ్చాడోచ్!" అంటూ వచ్చినంత వేగంగా తుర్రున వీధిలోకి పారిపోయాడు.

చెంగుతో ముఖం అద్దుకొని, చెంబుతో వేడి నీళ్ళు తీసుకొని గుమ్మంలో కొచ్చింది. తండ్రితోబాటు కొత్త మనిషిని చూసి ఒంటి నిండుకూ పమిట తీసుకోబోయేంతలో సుదర్శనంగారు నవ్వుతూ కూతురు ముఖంలోకి చూశారు. "ఇతని పేరు రవీంద్ర, బేబీ! ఇక్కడి హైస్కూలుకి సైన్సు టీచరుగా వేశారట! వీళ్ళ నాన్నకీ, నాకూ మంచి స్నేహం సుమా! పైగా వేలువిడిచిన దూరపు బంధుత్వం కూడా ఉందిలే. స్టాండులో బస్సు దిగి దిక్కులు చూస్తుంటే ఇట్టే పసిగట్టి ఇంటికి తీసుకొచ్చాను!" అంటూ పరిచయం చేశారు.

వసంత పొడిగా నవ్వి, "మంచిపని చేశారు, నాన్నా" అంటూ ఏకంగా బకెట్‌తోనే వేడి నీళ్ళు తేవడానికి లోనికెళ్ళింది.

రవీంద్ర బొమ్మలా నిలిచిపోయాడు. అతని మనసులో మంచుతుపాను వీచింది. అది గమనించి భారంగా నిట్టూర్చారు సుదర్శనంగారు. "ఏం చేయగలం, బాబూ! '... అభాట లిఖితాః రేఖా పరిమార్ష్టుం న శక్యతే' కదా? కారణాలన్నీ తెలిస్తే ఏం? పదహారేళ్ళకే నా బిడ్డకు మూరేళ్ళ వెలుగు చెదిరిపోయింది. అక్కడికీ నే ఎన్నిసార్లు చెప్పావనుకొన్నావు? పెళ్ళిగాక మునుపు గాజులున్నాయా? నొసటన బొట్టూ, సిగలో పూలూ పెట్టుకోలేదా? పెళ్ళైన తర్వాత కొత్తగా వచ్చినవి తాళిబొట్టూ, కాళ్ళ మట్టెలూ కదా? అంతగా అయితే అదనంగా వచ్చిన ఆ రెంటిని తీయొచ్చుని. ' మాపు పోయిన తర్వాత [illegible]ర్ఖ నమస్కారా లేమిటిలే, నాన్నా' అంటుంది విరక్తిగా. విసురుటాకులాంటి వడిచిన పిల్ల, తింతమోదునా [illegible] నీ మటుకూ నీ కెలా అనిపించిందో చూడు! కొందరి జీవితాల్ని భగవంతుడు నిర్దయగా ఎందుకు తుంచేస్తాడో, అర్దాయ్? బిడ్డ మొగం చూస్తే గుండె చెరువై పోతుంది. సుఖదుఃఖాల కలనేతగా సాగేదే జీవితమని సరిపెట్టుకొని పుట్టెడు గరళాన్ని దిగమింగి పైకి గలగలా నవ్వేస్తున్నా నమకో!" అంటూ అలాగే నవ్వేశారు. ఆ నవ్వును ధిక్కరిస్తూ రెండు బాష్పకణాలు చెంపలమీద నిప్పుకణాల్లా మెరిశాయి.

రవీంద్ర ఇంకా అయోమయంలోనే ఉన్నాడు.

''మాట్లాడ్డమంటూ మొదలెడితే అన్నీ మరిచిపోతానోయ్! చూశావా, నిన్ను గుమ్మంలోనే నిలబెట్టి అన్నీ మాట్లాడేస్తున్నాను'' అని, ''అన్నట్టు, అమ్మలూ, వేడినీళ్ళు త్వరగా పట్టూ మరి'' అంటూ కేకేశారు.

వసంత ప్రశ్నార్థకంగా ప్రత్యక్షమైంది. ''మీరెప్పుడూ ఇంతే, నాన్నా. వేడినీళ్ళు పెట్టడమూ జరిగింది, చల్లారిపోవడమూ జరిగింది'' అంది చిరుకోపంతో.

సుదర్శనంగారు నోరు తెరిచి రవీంద్ర వేపు తిరిగారు. ''ఏమిటోనోయ్, ప్రసంగంలోకి దిగిపోతే నేను మనిషిని గాదనుకో. మరి నీ మాటేమిటి? పైకి రావలసిన వాడివి కదా! పరాకు మంచిది కాదు, నాయనా. పద, పద!'' అంటూ మర చెంబు అందుకొన్నారు.

పాడి కుండలాంటి ఆయన చల్లని మనసుకూ, గంగగోవులాంటి బోళాతత్వానికీ రవీంద్ర హృదయం ఆర్ద్రమైంది.

నడవ దాటి లోపలి కొచ్చారిద్దరూ.

''భోజనాలకు సిద్ధంచేశా, నాన్నా!'' అంటూ వసంత పిలిచింది.



ఆగస్టు—15 చిత్రం — రేణుక (మద్రాస్)

ఆయన ట్యూబులైటులా వెలిగిపోయాడు. ''చెప్పలేదుటోయ్, రవీంద్రా! 'అభ్యాగతః స్వయం విష్ణు' అని అతిథి దేవుడు కనబడితే చాలు — క్షణాల మీద అన్ని ఏర్పాట్లూ జరిగిపోతాయి! వసంత నా కూతురని గాదు. అది పులుసు చేసినా, పచ్చడి చేసినా, చివరికి ఇన్ని అల్లం ముక్కలు తరిగి పచ్చికరివేపాకుతో తాలింపు చేసినా, మజ్జిగ చేసినా — విస్తరి ముందు కూర్చుంటే తినాలనిపిస్తుంది! జాలిపాకాల్లో అమె హస్తవాసిని చూసి లొట్టలు వేయని వాళ్ళు అరుదేమిటి, అసలు లేరనుకో!'' అన్నారు.

ఎంతో ఆసక్తికరంగా చెప్పుకుపోతున్న ఆయన వాక్ప్రవాహాన్ని అడ్డగించ దలుచుకోలేదు రవీంద్ర.

భోజనా లయ్యాక ఆయన చెప్పినవి ఏమాత్రం గొప్పలు కావని ఒప్పుకొన్నాడు. ఇద్దరూ నడవలో కొచ్చి మంచం వాల్చుకొని కూర్చున్నాక— ''తాంబూలం, నాన్నా!'' అంటూ వచ్చింది వసంత.

కడుపే కైలాసంగా సుదర్శనంగారు భుక్తాయాసం నుంచీ 'గ్రరున' త్రేన్చి పళ్ళెంలోని ఒక వక్క పలుకు నోట్లో వేసుకొంటూ ''నువ్వూ తీసుకోవోయ్!'' అన్నారు.

రవీంద్ర అందుకోలేదు.

''ఆహారంపట్లా, వ్యవహారం పట్లా మొహమాటం పనికిరాదోయ్!'' అన్నారు.

''అబ్బే, అలవాటు లేదండి'' అన్నాడు.

''కనకనే వేసుకోమంటున్నాను. 'తమలము వేయని నోరు, కమలము లేని కోనేరు...' అని వినలేదా నువ్వు? ఎటొచ్చీ అలవాట్లకి మనం బానిసలం కానంత వరకూ తప్పు లేదు. అవి కాస్త వ్యసనాలుగా మారితేనే చిక్కు'' అంటూ తమలపాకులు అందుకొన్నారు.

''ఈ ఆకులు చూశావా? కడవని! ఏకబిగిని ఏభై ఆకులు మడత పెట్టి నోటికి అందించినా ఎక్కువనిపించవ్. వేసుకొన్న అర క్షణంలో 'ఎక్స్—రే' తీసినా వీటి జాడే తెలియదు!'' అంటూ తాంబూల చర్వణంతో పండిపోయిన పెదాల్ని జాలిగా కదిలిస్తూ, ''అయితే, అబ్బాయ్! ఎందుకో వీటి అతి లేతదనాన్ని, మార్దవాన్ని చూస్తే మా వసంత గుర్తొకొస్తుందోయ్! ... అన్నట్టు అటు పెరట్లోకి చూడూ! దాని పెళ్ళినాడు బాదంచెట్టు రాగిరేకుల్లాంటి చిగురుటాకులతో నవనవలాడుతూండేది! విరిగిన కొమ్మలతో, చిరిగిన పండుటాకులతో ఎండిపోయి ఇప్పుడెంత వెలవెలబోతోందో? కానీ, అది ఈ వేళ మోడుగా ఉంటే రేపు చిగురిస్తుంది. వసంత జీవితానికి వసంతమే లేదా, బాబూ? నా బిడ్డ బ్రతుక్కి అర్థం — అపభ్రంశమే కోరుకొన్న అంధకారమేనా?'' అంటూ బరువుగా నవ్వారు. ఇప్పుడూ అంతే! కన్నీటి తెరలు మెరుపల్లే కదిలాయి. ఆ అశ్రుధార గాఢ గుండెల్లోకి ఇంకిపోయే తరుణం ఎప్పుడో మించిపోయింది.

అలా విస్మయంగా నిలవలేక దాదా గదిలోకి వెళ్ళిపోయాడు రవీంద్ర.

కలకబారిన కొలనులో అలలు అణగారే వరకూ విశ్రాంతి ఎక్కడిది? అందుకే సుదర్శనంగారు గీతా పారాయణంలోకి జారిపోయారు. కానీ, కూతురు రాకతో అప్పు డదీ కరువైంది.

''రవీంద్రగారిది ఒక్కపూట ఆతిథ్యమేనా, నాన్నా?''

''లేదమ్మా, ఇక్కడే ఉండమన్నాను! అయినా, ఏం అలా అడిగావు?''

''చెప్పమంటావా?''

''నా ముందు అరమరిక లెందుకూ?''

''నీకాకపోతే నా బాధను చెప్పుకోవడానికి ఈ ప్రపంచంలో మరెవ రున్నారు, నాన్నా?'' అంటూ కడుపులోని శోకాన్ని

వేంపల్లి

షేక్ బాదర్

కళ్ళలో ప్రతిఫలించకుండా జాగ్రత్త పడ్డది.

సుదర్శనంగారు తల పంకించి గంభీరంగా నవ్వారు. ''నిన్ను చూచి ఒకందుకు గర్వపడుతుంటాను, బేబీ! మన వంశంలో ఎవ్వరికీ లేని గుండెనిబ్బరం నీకుంది. అదే నీకు శ్రీరామరక్ష. కంటతడి పెట్టడం ధీరలక్షణం కాదు మనుషులకు కాకపోతే మానుల కొస్తాయా తిప్పలు, కష్టాలు? రవీంద్రని గురించి నువ్వేలాంటి అనుమానాలకూ చోటివ్వకు. అంతే.''

* * *

కాలం గారడీ వాడు లాంటిది కాకపోతే కష్టాలైనా, సుఖాలైనా, మంచైనా, చెడ్డైనా ఈ లోకంలో స్థిరంగా పొగునడిపోయేవేమో!

ఏడడుగుల సఖ్యంతోనే వాళ్ళు వీళ్ళయితే — ఏడు నెలలుగా రవీంద్ర సుదర్శనంగారింట్లో ఉంటున్నాడు.

వసంత వేషంలో వచ్చిన మార్పును, కళ్ళలో కొచ్చిన మెరుపును, 'నంది కొండల్లో కృష్ణవేణి' లాంటి నిండుదనాన్ని చూచి ఆశ్చర్యంతో బిగుసుకుపోయాడ!

ఒంటి ఒంపుసొంపుల్ని పొంకంగా ఎత్తి చూపే ఫ్యాషన్ పెట్టి చీరను, చేపల్లా గెంతులు వేసే కళ్ళకు కాటుక, పచ్చని హాసుసు తిలకము, బంగారు పొగుల్లా మెరిసే కురుల మధ్యన కదంబమాలతో కొత్త జీవితాన్ని కోరే వసంతను — దిక్కూ దరీ లేని ప్రశాంత గాఢాంధకారంలో వదిలివేయుటం మూర్ఖ విశ్వాసాల చట్టంలో విశ్వసంగా బలి పోయిన ఈ సమాజానికే చెల్లింది!

అప్పటికీ రవీంద్ర ఎప్పటికప్పుడు వసంతలో కొత్త ఆశలకు ఊపిరి పోస్తూనే ఉన్నాడు. ''జీవితం గుడ్డి గవ్వ కాదు, వసంతా! గడ్డి పువ్వు అసలే కాదు. భగవంతుడు ఎంతో కళాత్మకంగా తీర్చి దిద్దిన తైలవర్ణ చిత్రం. అందులోని అంతరార్థాన్ని అవగాహన చేసుకొన్నవాళ్ళకే ఈ లోకం!''

బరువుగా మాట్లాడ్డం వసంతకు ఇష్టం ఉండదేమో? అలా ఎప్పుడు జరిగినా వెంటనే వాతావరణాన్ని తేలిక చేస్తుంది. ''మీరు కథలు రాయగూడదూ? రాస్తే పైకొచ్చే సూచనలు చాలా కనిపిస్తున్నాయి!'' అంది తియ్యగా నవ్వేస్తూ.

ఆ మన్ననని ఆనందంగా అందుకొని ప్రవాహాన్ని ఆమె ఉత్సాహం వేపు మళ్ళించాడు. ''జీవితాన్ని యథాతథంగా చిత్రించేది కథ కాదు. అయితే, కథ అప్పుడు జీవిత మంత నిజంగా, నిర్దుష్టంగా, సహజంగా, సజీవంగా నడవాలి. అలాంటి

ప్రయత్నమే సమాజంలో కలకాలం నిలుస్తుంది. ఇది అనుభవానికి దూరంగా చెబుతున్నమాట కాదు!''

''అవునండి. మీ మాట నిజమే! ఈ మధ్య 'శిశిరంలో వసంతం' అనే ఓ కథ నన్నెన్నో ఆలోచనలకి ప్రేరేపించింది. అయితే, ఎటూగాకుండా కొన్ని సందేహాలు కూడా ఉన్నా యనుకోండి. అన్నట్టు దాన్ని మీరు చదివారా?'' అంది వసంత.

రవీంద్ర భావయుక్తంగా నవ్వాడు ''ఎవరో రాసినదైతే చదవవలసిందే!''

వసంత ఆశ్చర్యంతో కళ్ళింతవి చేసి, ''అంటే? ఓ! మరైతే చెప్పవేంటేదే? 'పల్లవి' అన్నది మీ కలం పేరన్నమాట!' 'రచయితలు — వేషజాలు' అని చదవగా ఏమో అనుకొన్నాను. ఇప్పుడు ప్రత్యక్షంగా చూశాను!'' అంది.

''రచయితగా నాకు దక్కే ప్రచారం కంటే — కథ సాధించే ప్రయోజనమే ముఖ్యం, వసంతా! అందుకనే రాశిలో తక్కువైనా నా నుండి మంచి కథలే వస్తున్నాయని అంటారు స్నేహితులు!''

''ఎందుకో? ఈ వేళ మీ రెంతో కొత్తగా కనిపిస్తున్నారు!'' అంది చివరికి సిగ్గుతో ఎర్రనైన ముఖంతో.

రవీంద్ర చిరునవ్వు సమాధానం చెప్పలేక పోయాడు.

కాసేపు తరవాత అతని కళ్ళవేపు చూసి ఉలిక్కిపడి నడిచి వెళ్ళిపోయింది వసంత. డాబా మెట్లమీదికి పాకిన మేపెట్టు కొమ్మల్లో తురిమివ్వకలు చేసిన అగడానికి రాత్రి కురిసిన మంచు తాలూకు నీటిబిందువులు ఖుళ్ళన రాలాయి.

అయినా, రవీంద్ర బెప్పరిల్ల లేదు.

* * *

పిండారు వెన్నెల.

పడమటి గాలి హాయిలీనంలా పలుకుతూంది.

పున్నమి పుడమికి వెలుగు పరదాలు కట్టింది. ఆ పరదాల పొత్తిళ్ళలో నక్కి దోగిసట్టుంది ప్రకృతి. ప్రకృతి ప్రసవించిన పసిపాపలా దోగాడుతూంది సింహానది.

డాబా పిట్టగోడ నానుకొని కదిలే నీటిలో కాంతిని చూస్తూ భారంగ నిట్టూర్చింది వసంత.

ఆ రోజు సుదర్శనంగారు ఇంట్లో లేరు. గోపీ నిద్రలోకి జారిపోయాడు. రవీంద్ర ఉదయం నుంచీ గది విడిచి బయటికి రాలేదు. ధైర్యం చేసి మొదటి సారిగా డాబామీది కెళ్ళింది. అతను పడకమీద వలతగా పొర్లుతున్నాడు. నొసలు తాకింది. అతను దిగ్గున లేచి కూర్చున్నాడు!

''ఫరవాలేదు. ఉదయమే తెలిసిఉంటే గోపీని ఇంటి దగ్గరే ఉంచేదాన్ని! ఉండండి, జ్వరానికి రెండు మాత్రలూ, అమృతాంజనమూ తెస్తాను.''

రవీంద్ర తలగడమీదికి ఒత్తిగిలుతూ ''ఇక్కడే ఉన్నాయి, వసంతా!'' అన్నాడు. ''అయినా చేసేవాళ్ళుంటే జ్వరమంత సుఖం వేరొకటి లేదట! రెండు లంఖణాలు చేస్తే పడీ చప్పుడూ లేకుండా అదే పోతుంది. మధ్యలో మీకు శ్రమెందుకూ?''

''అదేం కాదు. సమయమూ, సందర్భమూ వచ్చినప్పుడు సాటి మనిషిని ఆదుకోవడంలో తప్పు లేదు'' అంటూ అమృతాంజనం అందుకొని బాధ తెలియకుండా మెల్లగా కబుర్లలోకి దించింది. ''మీ కథ గురించి కొన్ని సందేహాలున్నాయి. అవేమిటని అడగరేం?'' అంది.

రవీంద్ర చిరునవ్వు చేశాడు.

వసంత చొరవగా అందుకొంది. ''ఈ మధ్య చాలా పత్రికలు ప్రేమ కథలకు వల్లమాలిన ప్రోత్సాహం ఇస్తున్నాయి. ఇవ్వకూడదనికాదు; ప్రేమలూ పెళ్ళిళ్ళే నంటారా? సమాజంలోని అన్ని కోణాల నుంచీ కథలు రావాలన్నది నిజంకదా! కేవలం శారీరక సంబంధాలతో ప్రేమకు నిర్వచనం చెప్పే కథల్లో ఉదాత్తతా, అలౌకికానుభూతి మృగ్యమయాయి. మీ కథలో ఈ రెండూ ఉన్నా, ప్రయోజనాన్ని ప్రయోగాత్మకంగా చేయడంలోనే కల్పనని ప్రశ్నించారు. జీవితం సహజమైందన్నారు కదా? వర్తమాన సమాజ వికాసాన్ని స్పందించే రచనలే కలకాలం విలువగలవు. ఊహాలు ఊహాలోకాల్ని సృష్టిస్తాయేమోగానీ, ఊపిరి పోయలేవు. కథల్లోని ఆదర్శాలు నిజజీవితంలోకి వచ్చిన వెంటనే మారిపోవచ్చు'' అని క్షణంసే పాగి, ''క్షమించాలి! ఇది నా వ్యక్తిగత అభిప్రాయం మాత్రమే!'' అంది.

రవీంద్రకు జ్వరం ఎక్కడికి కెగిరి పోయిందో! ''కల్పనలూ ఒక్కోమారు నిజాలు కావచ్చు, వసంతా!'' అన్నాడు. ''అయితే ఇటీవల నే రాసిన నవల అచ్చయితే, నీ అభిప్రాయం పూర్తిగా మార్చుకోవచ్చు!''

''కథాక్షేత్రమూ?''

''ఓ సాంఘిక సంస్కరణ మీద బలమైన పునాది వేశాను!''

''సాహిత్యంతో ప్రభావితం కావటమన్నది నిజమే కావచ్చుగానీ, అది ఏ ఒక నాటితోనో జరిగే పని కాదు. సంస్కరణలతోబాటు సమాజంలో నైతిక పరివర్తన కూడా రావాలి!''

## చీకటి కిరీటాలు

### వనమాలి

కాంతి— చీకటి
రెంటిలోను రెండు కాళ్ళు పెట్టి చాల కాలం నడిచాను
బాహ్యలోకి విరుద్ధకంగా చూస్తుంటే నీ పిలుపు వినబడింది.
కాంతివైపుకు పరుగులా నడుగులు తీశాను—
ఆ రోజుల్లో నీ కంట్లో పువ్వుల విమానాల్నై
విహరించేవాళ్ళే
కాంతి విమ్మని నిన్ను బెదిరించాము, అర్థించాము
చివరికి నమ్మకూడా చేశాను— ఇవ్వనన్నావు. . .
నీ అమాయకత్వం వైపు విషాదంగా నవ్వి అప్పే సృష్టించిన
చీకట్ల అందాలను తాగుదా మనుకున్నాను.
మళ్ళీ రేపటితో కలువల ఒడిలో నవ్వలిద్దామనుకున్నాను
చీకట్ల పొదిగిన కిరీటాన్ని ధరిద్దామనుకున్నాను.
కానీ ఏమిటి నీ కోరిక?
మనసారా వరించిన చీకట్లనుకూడా మెచ్చి, లాక్కున్నావు!
అమాయకుల్ని ఏమంటే ఏమి లాభం అని నిన్ను క్షమించి ఊరుకున్నాను.
కానీ నీ కసి అంతటితో ఆగలేదు
నేను కాలంలో కలిసిపోవాలని ఉంటే
నోటితో చెపితే చాలదా?
నా సుకుమార సుందర దేహానికి ఖాళీ పెట్టి
విశ్వాన్నం చిరిచి ఎందుకు చేశావు?

''ఆ పరివర్తనకోసమే ఇన్నాళ్ళూ వేచి ఉన్నాను, వసంతా!'' అని ఆమె చేతిని అందుకొన్నాడు.

ఆమె హఠాత్తుగా తెల్లబోయింది! తరవాత నిశ్చలంగా లేచి, ''నా గురించి మీ రేమనుకొంటున్నారు'' అని ప్రశ్నించింది.

అతను నిండుకుండలా ఉండిపోయాడు.

''నాకు పెళ్ళయిందని తెలుసా?''

''తెలుసు.''

''భర్త్ర విహీనని తెలిసి ఉండాలి.''

''ఆc...''

''మరి మీకు తెలియంది ఆ అభాగ్యురాల్ని ఉద్ధరించ పట్టించా లనుకోవడమేనా?''

''కానేకాదు.''

''ఏమిటి మీ ఉద్దేశం?''

''సదుద్దేశమే, వసంతా! నిజాన్ని నిర్భయంగా చెప్పుకోమన్నారు. చన్నీటిస్నానాలు, చప్పిడి మెతుకులతో ఆగిపోయేవి కావు కోరికలు. జీవితం అనుభవించడానికి. అడవి గాచిన వెన్నెల చేయడానికి కాదు. అందుకు సాహసం కావాలి. కార్యాచరణలో తప్పిస్తే, ఒట్టి వివాదాల్లో అది దొరకదు'' అన్నాడు.

ఆమె నింపాదిగా — ''రవీంద్రగారూ, నాలో జరుగుతున్న మథనం మీరు గమనించి ఉంటే ఇలా ప్రవర్తించరు. పిడిలా వెన్నాడుతున్న ఎన్నో స్మృతుల మధ్య నలిగిపోతున్నాను ... చక్కగా ఆలోచించండి. మీకు కొండంత భవిష్యత్తుంది. దాన్ని ఓ జీవం లేని మోడుకు అంకితం చెయ్యకు ... చెయ్య వదలండి'' అంది.

రవీంద్ర కళ్ళు తడితో మెరిశాయి. ''లేనిపోని శంకలు ప్రోదిచేసుకొని అద్దం లాంటి మనసులో అందమైన ప్రతిబింబాన్ని చెరిపెయ్యకు. ఆదర్శం మాటు దేవుడెరుగు. అంధకారబంధురమైన నీ బ్రతుకులో వెన్నెలలు చూడాలని, కళ్యాణ తిలకంతో నీ లలాటం పడిపోవాలని, నీ గళసీమలో బంగారపు తాళి మెరిసి పోవాలని మనసా, వాచా కోరుకుంటున్నాను! నన్ను నమ్ము, వసంతా!''

ఆమె కపోలాల మీద తొణికిన ముత్యాల సరంలా కన్నీళ్ళు జారిపడ్డాయి. పైట చెరుగు భుజం మీదికి లాక్కొని నెమ్మదిగా నడిచి గుమ్మం ఎక్కబోయి ఆగిపోయింది. గుడిమీద ఆషాఢ మేఘంలా అక్కడ సుదర్శనం గారు గంభీరముద్రతో ఉన్నారు. ''అవును, బేటీ! రవీంద్ర చిన్నవాడైనా, ఓ పరమ సత్యాన్ని గుర్తించాడు. ఒక అభాగ్యురాలికై తన భవిష్యత్తును త్యాగం చేయడం చిన్న విషయమేమీ కాదు. మేడిపండు వంటి ఈ సమాజంలో, నాగరికత పేర నైతిక

విలువలు నారుమారవుతున్న ఈ రోజుల్లో ఇది నీతిమాలిన విషయం ఎలా అవుతుంది? ఏం వ్యవస్థలో వేళ్ళు తన్నుకొని స్థిరపడిపోయిన మూఢాచారాన్ని తుడిచి పెట్టడానికి రవీంద్రలాంటి సాహసికులు, విశాల హృదయులు ఎందరో ముందుకు రావాలి! అమ్మా, వాసూ! నీ అంగీకారం కోసమే ఇన్నాళ్ళూ వేచి చూశాను. ఈవేళ చెప్పక తప్పదు. రవీంద్ర వాళ్ళ తలిదండ్రులకు నీ గురించి అంతా వివరంగా రాశాట్ట! కొడుకు అభ్యుదయ భావాలకు వాళ్ళ హృదయ పూర్వకమైన ఆశీస్సులు లభించాయి. నువ్వు కళ్ళనీళ్ళు తుడుచుకొని నిండుగా, నిర్భయంగా నవ్వగలిగావంటే అతనీ వేళే వెళ్ళి రేపీ వేళకు రెక్కలు కట్టుకుని వాలతాడు. ఆ భగవంతుడు నీ కన్యాయం చేయలేదు, తల్లీ! ఇప్పుడైనా సుఖపడే రాత కలిగించాడు! ... స్వాతి చినుకుకోసం చాతకంలా ఏన్నాళ్ళుగానో నీ నిజమైన నవ్వుకోసం తపించిపోతున్నాను. నా గుండెల్లో రాజుకొంటున్న నిప్పుల కుంపటి చల్లారిపోయేలా ఆనంద బాష్పాలు రాల్చేయి!" అన్నారు ఉద్విగ్నంగా.

కన్నీళ్ళతో వసంత కళ్లెత్తి చూసింది. నెచ్చటి ఆవిరి చెంపల్లోకి పొంగి వచ్చింది. తటపటాయించి చివరికి పమిట లాక్కొని క్షమతగా లోనికి నడిచి వెళ్ళిపోయింది. సుదర్శనంగారు తేలిగ్గా నిట్టూర్పు విడిచారు. రవీంద్ర రెట్టించిన ఉత్సాహంతో 'గ్రీన్ సిగ్నల్' అందుకొన్నాడు.

*   *   *

వసంతకు నిద్రపట్టలేదు.

చీకటి నమసిపోయి తెల్లవారితే నవ జీవనానికి నాందీపలుకుతూ ఉగాది.

అంధకారంలో ఉన్న మనుషుల బ్రతుకుల్లోకి పండగా వచ్చాలా కొత్త ఆశల్ని మోసుకురాకపోతే — జీవితేచ్ఛకు అర్థం తెలిసేది కాదేమో?

'తెలతెలవారెను లేరండమ్మా — చెలియల్లారా రారండమ్మా' అంటూ ఆకాశవాణి మేలుకొలుపుతూంది!

మల్లెపువ్వులాంటి ధవళ వస్త్రాల్లో అభ్యంగనం చేసి, కురుల్ని చిక్కుదీసుకుంటున్న వసంత నీలి కొండల మాటున విడుగుతున్న ఉషస్సులా ఉంది!

ఉదయమే ఎవరో కలిగి ఉన్న పెళ్ళివారు ఆట్టహాసంగా ఊరేగింపు బయలు దేరారు. బాండు మేళం ఊరు ఊరంత టపీ గగ్గోలు పెట్టేస్తూంది.

సుదర్శనంగారు హడావుడిగా చెప్పులు విడిచి ఇంట్లో కొచ్చారు.

సాంబ్రాణి ధూపం మధ్య తలెత్తి తండ్రి ఆగమనాన్ని గుర్తించి, "పండగ పూట కూడా ఇంటిపట్టున ఉండకూడదా, నాన్నా!" అంది మనసులో పొంగుతున్న సంతోషాన్ని వ్యక్తం కానీకుండా. మనసుకు అందంగా భాష్యం చెప్పే ప్రతిబింబం ముఖం! కూతురి అంతరంగంలోని సంచలనానికి ఆ పితృ హృదయం పరవశమైంది.




"పిచ్చితల్లీ! పండగవే కదా ఇంటి కొచ్చాను!" అన్నారు ఆప్యాయంగా కూతుర్ని చూసి.

తండ్రి కంఠంలో తొణికిసలాడిన వాత్సల్యానికి ఆమె మనసు నవ పారిజాతంలా విరిసింది! "మీ రెప్పుడూ ఇంతే, నాన్నా! నా ఆగ్రహాన్ని అరక్షణంలో మటుమాయం చేస్తారు! ఇంట్లో ఎవర్నూ లేరు. నిద్రలేచిందే నా కేమీ తోచలేదు" అంది.

"గోపీ ఎక్కడి కెళ్ళాడు?" ప్రశ్నించాడు.

"బజారుకి పంపించా, నాన్నా!" అంటూ వాకిట్లో కొచ్చింది.

"ఎవరికోసమమ్మా ఎదురు చూస్తున్నావు?" అడిగారు.

"గోపీకోసం, నాన్నా!"

"అమ్మ దొంగా! అబద్ధాలాడిన వాళ్ళకి ఖచ్చితంగా ఆడపిల్లలే పుడతారట!"

వసంత ఫక్కున నవ్వింది. "అయితే, నీకు లేని సిగ్గు నా కెందుకులే!"

"ఏమిటే? ..." అని ఆశ్చర్యంతో సుదర్శనంగారు ఫక్కున నవ్వేసి, "అవునమ్మా! నీ మాట అబద్ధం కాదు ... మీ అమ్మకు ఆరోగ్యం చెడి మంచాన పడ్డప్పుడు డాక్టరు పెదవి విరిచి వెళ్ళిపోయాక కూడా 'బ్రతుకుతావు, కాంతం! నువ్వు తప్పకుండా బ్రతుకుతావు' అని మభ్యపెట్టిన మాట నిజమే! కానీ, విచిత్రమేమంటే — వైద్య విజ్ఞానాన్నే కించపరుస్తూ మీ అమ్మ బ్రతికింది, నిన్ను నా ఒడిలో వేసేంతవరకు. జీవితంలో తెలిసి ఆడిన అబద్ధం అదొకటే నమ్మా. నిన్ను 'ఆడపిల్లే' కన్నందుకు నేనేమీ విచారించడం లేదు. ఆడపిల్ల పుట్టినప్పుడే ఆదరవూ పుడుతుందట! ఆ పుట్టుకను ఓ శిక్షగా భావించే తండ్రిని కాదు. కాకపోతే నేనూ మనిషినే కాబట్టి నీ జీవితంలో కొట్టవచ్చినట్టు కనిపిస్తున్న వెలితికి... కాదు, తల్లీ ... వెలితీ వ్యథలూ లేని బ్రతుక్కి అసలు అర్థం లేదేమో! ... ఎండిన మోడు చిగురించదంటే? చలనంలేని మోడులాంటి మనుషులు ఎందుకో తీసిపోయా రంటావు? అర్థం చేసుకో గలిగే పరిధిలో ఉండే విశాలహృదయాలకే నా బాధ తెలుస్తుందమ్మా" అన్నారు

వసంత మనసు మనసులో లేదు. కూతురి అంతరంగాన్ని చదివి, "అన్నీ సవ్యంగా జరిగి ఉంటే— తల్లీ, తండ్రీ, అల్లుడూ, ఆడపడుచుతో ఈ వేళకు రవీంద్ర ఇక్కడికి చేరి ఉండాలి. రాలే దేమిటి?" అంటూ ఆయన గుమ్మం దిగారు.

పెళ్ళి ఊరేగింపు ఇంకా కూడలిలోనే ఉంది— చెవులు అదరగొట్టేస్తూంది. ఆ తంతుకంతా పరాకాష్ఠగా అక్కడొక పెద్ద 'బాంబు'ను ఏర్పాటు చేస్తున్నారు.

బజారు నుంచీ గోపీ వచ్చాడు. పరుగున గడప ఎక్కబోయి దబ్బున కాలు జారి క్రిందపడ్డాడు. వసంత తెమ్మన్న కుంకుమ పొట్లం జారి నేలపాలయింది.

ఇంటిముందు తుఫానులా ఆగిన కారు లోంచి ఓ నడి ప్రాయపు మనిషి గడగడా వణికేస్తున్నాడు. "సుదర్శనంగారు మీరేనా? బస్సు ఆక్సిడెంటు జరిగింది. అక్కడికక్కడే ఆరుగురు పోయారు. రవీంద్రట. బాగా గాయాలయ్యాయి. మిమ్మల్ని మాటిమాటికీ కలవరిస్తున్నాడండి ..."

ఢామ్మని పేలింది బాంబు.

అయిదు నిమిషాలవరకు అక్కడ చలనమే లేదు.

సుదర్శనంగారు వసంత జబ్బ పుచ్చుకొని కారుఎక్కించారు.

హాస్పిటల్ ఆవరణ జనంతో కిటకిట లాడుతూంది.

బాండేజి మధ్య రవీంద్ర గుర్తు చిక్కలేదు. కటకట మన్న కత్తులూ, టకటకలాడిన కత్తెర్లూ, టకటకలను పసిగట్టాలని చూసిన స్టెతస్కోపులూ, శాంతి కపోతాల్లా పారాడిన నర్సులూ, కర్తవ్య నిర్వహణలో కరిగిపోయిన డాక్టర్లూ — అంతటా భయంకరమైన నిశ్శబ్దం.

"సారీ అండి ... రవీంద్ర — 'సుదర్శనంగారూ ... వసంతా ...' అంటూ ప్రాణాలు విడిచారు" అన్నారు ఓ డాక్టరుగారు కలగజేసుకొని.

ఆరిపోయే దీపానికి దీప్తి ఎక్కువని ఊరకే అన్నారా? సుదర్శనంగారు నిగ్రహించుకోలేని సంక్షోభంతో కనురెప్పలు ఒత్తుకొన్నారు. "భగవాన్! ... ఈ అనంత విషాదానికి అతీతంగా ఉండడానికి నేనేం రాతిబొమ్మ ననుకొన్నావా? ... నీ కిదేం వినోదం, తండ్రీ? !"

వసంత మౌనంగా ఉంది. మానులా ఉంది. మల్లెపూవులా ఉంది. మెరిసే నీలాకాశంలా ఉంది. ఆమె చేతికి గాజులు లేవు. సిగలో విరజాజులు లేవు. నొసటను కుంకుమ కాంతులు లేవు. "నాన్నా..." అంటూ కట్టలు తెంచుకొన్న దుఃఖోద్వేగంతో తండ్రి షాళువామీద కుప్పలా వచ్చి పడిపోయింది.

"అరే! ఇదేమిటే? నిద్రట్లో లేచి తిరిగే అలవాటేదైనా ఉందా, వసంతా, నీకు? మరీ నా కాళ్ళు తీగలా బిగించేశావు? నేను, రవీంద్రని! మా అమ్మా, నాన్నా, బావగారూ, అక్కయ్యా అందరూ నిశ్చితార్థానికి వచ్చేశారు. ...అవునూ 'నాన్నా, నాన్నా' అని పలవరిస్తున్నావ్. కలేదైనా కన్నా వేమిటి? ... కత్తి తలగడా కాదు, కల నిజమూ కాదుగా! లేలే!" అంటూ రవీంద్ర గలగలా మాటాడేస్తున్నాడు!

వసంత ఛక్కున కళ్ళు తెరిచింది!

లోకం కళ్ళు తెరుస్తూంది!

వెలుగు పుటం వేసింది!

ఎదురింటి వాకిళ్ళకు పచ్చతోరణాలు నవ్వుతూ ఉగాదికి స్వాగతం చెబుతున్నాయి.

బాధల గాథ లన్నీ కడిగేసి సుదర్శనంగారు నిండుగా, హృదయపూర్వకంగా నవ్వేస్తున్నారు!

వసంత తలెత్తి రవీంద్ర ముఖంలోకి చూడలేక సిగ్గుతో జారిన పైటను అందిపుచ్చుకొని నవ్వుతూ తులసికోట దగ్గిర కొచ్చేసింది! పాటు వెలుగులో అక్కడ ఎన్నో ఆశలకు ప్రతిరూపంగా బొదంచెట్టు కళకళలాడుతూంది — 'కొత్త చిగుళ్ళ'తో! ★